నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు PAGES : 16



కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో నిర్మితమవుతున్న కిటెక్స్ కంపెనీ భవనాలు

## పరకాల ప్రగతి బావుటా

రూ.5.5వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

స్వరాష్ట్రంలో పరకాల నియోజకవర్గం ప్రగతిబాట పట్టింది. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవతో సర్కారు రూ.5.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. 1200 ఎకరాల్లో దేశంలో అతిపెద్ద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసింది. ఇందులో ఇప్పటికే ఒక కంపెనీ తన ఉత్పత్తిని ప్రారంభించగా, మరికొన్నింటి ప్రొడక్షన్ యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయి. వేల సంఖ్యలో స్థానికులకు ఉపాధి లభించింది. ప్రజల అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో కొత్తగా రెండు మండలాలను ఏర్పాటు చేసింది. పరకాలకు రెవెన్యూ డివిజన్ హోదాను పునరుద్ధరించింది. పేదలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు పట్టణంలో వంద పడకల దవాఖానను నిర్మిస్తున్నది. వెరసి తెలంగాణ రాష్ట్రంలో పరకాల ముఖచిత్రమే మారిపోయింది.

- పరకాల, నవంబర్ 16

- దేశంలోనే అతిపెద్ద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు
- సొంత రాష్ట్రంలో మారిన పరకాల ముఖచిత్రం.. రెవెన్యూ డివిజన్ హోదా పునరుద్ధరణ
- రెండు నూతన మండలాల ఏర్పాటు.. ప్రజలకు చేరువైన పాలన
- శరవేగంగా వంద పడకల దవాఖాన నిర్మాణం

2


పరకాల పట్టణ వ్యూ

### నేడు పరకాలకు సీఎం కేసీఆర్



- లక్ష మందితో భారీ సభ.. సిద్ధమైన హెలిప్యాడ్
- వేగంగా సాగుతున్న సభా ప్రాంగణ నిర్మాణ పనులు
- ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

2


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా


కాజీపేట : దర్గాలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

### సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తా : చీఫ్ విప్ దాస్యం
- 48వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

16


శివనగర్‌లో ఎమ్మెల్యే నరేందర్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

### కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి

- కరెంటు వద్దన్న హస్తం పార్టీని తిరస్కరించాలి
- కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే 50 ఏండ్లు వెనక్కి..
- శివనగర్ ముంపునకు శాశ్వత పరిష్కారం చూపించా
- ప్రజా ఆశీర్వాదమే వెయ్యి ఏనుగుల బలం : ఎమ్మెల్యే నరేందర్
- నన్నపునేనికి మంగళ హారతులతో ఘన స్వాగతం

11


పర్వతగిరి : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

14

### దశాబ్దాల వెనుకబాటును తొమ్మిదేళ్లలో రూపుమాపాం

- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- మరింత అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పర్వతగిరి మండలంలో ఇంటింటా ప్రచారం


పరకాల : పైడిపల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### విపక్షాలు గల్లంతవడం ఖాయం

- మూడోసారి విజయం బీఆర్‌ఎస్‌దే : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే మరింత అభివృద్ధి
- వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్
- పరకాల మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

16

### మళ్లీ గెలిపించండి..

గిరిజనేతర రైతులకు పోడు పట్టాలు ఇప్పిస్తా
అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ బాధ్యత నాదే..
చిలుకమ్మనగర్, దబీర్‌పేటకు పాకాల జలాలు తీసుకొస్తా
ఓట్లలో చీలిక వద్దు.. పనులు చేసే వాళ్లే ముద్దు
నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
10 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం.. గులాబీమయమైన పల్లెలు

3


అశోక్‌నగర్‌లో దివ్యాంగురాలిని ఓటడుగుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి